# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 క్రీడలను విజయవంతం చేయాలి

### మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో శిరీష

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 8



మునగాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 కార్యక్రమంలో భాగంగా గౌరవ జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ సూర్యపేట గారి ఆదేశానుసారం ఈ మాసము 10, 11, 12 తేదీలు మూడు రోజులలో మండల స్థాయిలో క్రీడా పోటీలు జెడ్ పి హెచ్ ఎస్ మునగాల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుంది అని మండల క్రీడల చైర్మన్ మరియు ప్రత్యేక అధికారి శిరీష ఉపముఖ్య కార్యనిర్వాహణా ధికారి జిల్లా పరిషత్ సూర్యాపేట గారు, మండలపరిషత్ అభివృద్ధిఅధికారి రమేష్ దీన్ దయాల్, మెంబర్ కన్వీనర్ , వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి మరియు గెస్ట్ హెడ్మాస్టర్ మునగాల ప్రవీణ్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ మునగాల మెంబర్ ,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ ఆజం బాబా ఫిజికల్ డైరెక్టర్ మరియు సీనియర్ ప్లేయర్స్ పి ఈ టి లు జానీపాషా, కవిత,గంగాధర్,బాలు,కళ్యాణ్ మరియు అన్నిగ్రామాల పంచాయతీకార్యదర్శులు సమావేశమైప్రకటించినారు . కావున మండలంలోని అన్ని గ్రామాలయువతియువకులు ఉత్సాహవంతులు పాల్గొనాల్సిందిగాకోరనైనది, ఇట్టి కార్యక్రమంలో పాల్గొనాల్సినవారు ఎంఈఓ మునగాల వారి వద్ద గాని లేదా ఈ కింద చూపిన లింక్లో గాని దరఖాస్తు చేసుకోవలసినదిగా సూచించనైనది. ఇట్టికార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ప్రజలందరిని మండలప్రత్యేక అధికారి డి శిరీష కోరనైనది.

# అన్నమయ్యపురంలో శ్రీ భాస్కర డాన్స్ అకాడమీ నృత్యార్చన



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభా రాజు ఆధ్వర్యంలో జరిగుతున్న నిత్య కార్యక్రమాలలో భాగంగా ఈ వారం అన్నమ స్వరార్చన మరియు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. తొలుత విష్ణు సహస్రనామ, గురు స్తుతి చేసి, తదుపరి భాస్కర డాన్స్ అకాడమీ" సంస్థ గురువు "డి. సాత్విక" వారి శిష్యులు లక్ష్మి ప్రనతి, హెూష్నవి, శరణ్య, తను శ్రీ, ఆరాధ్య, జాహ్నవి, మనస్విని, హాసిని, అక్షిత, సహస్ర, ప్రజ్ఞ, ధరనిత, మోక్ష సంయుక్తంగా "గణపతి తాళం, వారాహి, అల్లో నేరెల్లో, అష్టలక్ష్మి, గరుడ గమన, తిరు తిరు జవరాల, పాట్ డాన్స్, మహా గణపతి, తెలుగు భాష విజయం, దశావతారం" సంకీర్తనలకు నృత్య ప్రదర్శన చేశారు. తదనంతరం కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ సంస్థ వ్యవస్థాపకులు పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభా రాజు జ్ఞాపిక అందించారు. చివరిగా స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.

# కామారెడ్డిలో సీనియర్ జర్నలిస్ట్ అనారోగ్యంతో మృతి

### పలువురు సంతాపం వ్యక్తం

### హైదరాబాద్ ఆస్పత్రిలో మృతి చెందిన దయానంద్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు హరిమి శెట్టి దయానంద్ (69) అనారోగ్యంతో ఆదివారం హైదరాబాద్ లోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. జర్నలిజంలో సీనియర్ జర్నలిస్టుగా కామారెడ్డి ప్రాంతంలో మంచి పేరును సంపాదించారు. అందరి నోట్లో దయన్నాగా పేరు తెచ్చుకున్నారు. ఉదయం పత్రికలో జర్నలిస్టుగా ప్రారంభించి అనేక కథనాలు రాసి అందరికీ దయన్న జర్నలిస్టు గా పరిచయమయ్యారు. కామారెడ్డి మూదం గల్లీలో నివాసం ఉంటున్న ఆర్మిశెట్టి దయానంద జర్నలిస్టుగా ఉదయం, వార్త, ఆంధ్రప్రభ, మన తెలంగాణ, సూర్య, మనం, ప్రముఖ పత్రికలలో స్టాఫ్ రిపోర్టర్ గా వీధులు నిర్వహించారు. మరియు రాజకీయంలో కూడా చురుకైన పాత్ర పోషించి కుటుంబ సభ్యులు కామారెడ్డి కౌన్సిలర్ గా ఎన్నికైనారు. ఎంతోమంది జర్నలిస్టులను తయారు చేసిన దయానంద్ ఇక లేరు. అనే విషయాన్ని తెలుసుకున్న తోటి జర్నలిస్టులు ఆయన స్వ గృహానికి వచ్చి సంతాపం వ్యక్తం చేశారు. కామారెడ్డి సీనియర్ న్యాయవాది జేఏసీ కన్వీనర్ జగన్నాథం కు దయానంద్ చిన్ననాటి మిత్రుడు కావడంతో అతని మిత్రులు వచ్చి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోజర్నలిస్టులో బాలార్జునగౌడ్, శ్రీపతి, ఇంద్రసేనారెడ్డి,జమాల్పూర్ గణేష్,సాక్షి వేణు గోపాల్,మెడికల్ రాజు,సిద్ది రాములు, గంగాధర్, చింతల గోపి,వెంకటేశ్వర్లు,వెంకటేశం,మొహమ్మద్ ఆసిఫ్,కృష్ణ పత్రిక సురేష్, విజయానంద్, దశ గౌడ్, అంజలి రెడ్డి,సాయిలు, వెంకటరమణ,న్యాయవాదులు సిద్ది రాములు, శ్యాం గోపాల్ , స్థానిక వార్డ్ కౌన్సిలర్ ముదాం నవీన్, పీచు మోహన్ రెడ్డి వివిధ మండలాలకు సంబంధించిన నియోజకవర్గాలకు సంబంధించిన వీడియో కాలు అభిమానులు రాజకీయ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా

నీలగిరి వార్త హైదరాబాద్



ఈస్టు మారేడుపల్లీ సుబ్రహ్మణ్య స్వామి టెంపుల్ సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా కళ్యాణోత్సవం లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు గీత రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ , తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కలువ సుజాత గుప్త మాట్లాడుతూ సుబ్రహ్మణ్యస్వామి భక్తులకు కొంగు బంగారం అని తెలియజేయడం జరిగింది.

# పడమటిపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



### 1999 -2000 ఎస్ ఎస్ సి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

### ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు

### పాఠశాలకు ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటన

దేవరకొండ నీలగిరి వార్త

చదువుకున్న తరగతి ,గది గడచిన కాలం ,పూర్వ స్నేహితులు, ఉపాధ్యాయులు, ఆనాటి తీపి జ్ఞాపకాలు, మధుర అనుభూతులు, తెలిసి తెలియని చిలిపి చేష్టలు,ఉపాధ్యాయుల బెత్తం దెబ్బలు ,పుస్తకాలు ఆటలు పాటలు అన్నీ మళ్ళీ తిరిగి రాని రోజులని అందుకే ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నామని 1999 2000 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు అన్నారు. దేవరకొండ మండలంలోని పడమటిపల్లి ఉన్నత పాఠశాలలో 1999- 2000 ఎస్.ఎస్ .సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లవెంకట్ రెడ్డి ,నల్లమాద నారాయణరెడ్డి, నాగవరం తిరుపతిరావు, ఉపాధ్యాయుల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించి గౌరవించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అత్యద్భుతంగా పూర్వ విద్యార్థుల సమావేశాన్ని ఏర్పాటు చేసి తమ తీపి జ్ఞాపకాలను చిన్నారులు తనం నుండి దూరమైన స్నేహాన్ని మళ్లీ దగ్గరగా చేర్చుకున్నామని తెలిపారు . పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చలమంద రాయుడు, దామోదర చారి, వెంకటయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాధిక, బి.శ్రీనయ్య ,జి .మమత, సిహెచ్ .మాలతి, సంధ్యారాణి, జి. శ్రీధర్, శ్రీధర్ రెడ్డి , పి. యాదయ్య ,బి. రవీందర్ రెడ్డి, ఎం .యాదయ్య, సిహెచ్. మనోహర్ ,బాలకృష్ణ , జీ. శ్రీనివాస్ రెడ్డి ఎస్సై ,కే. రాజేశ్వర్రెడ్డి, జె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 52 లక్షల విలువగలచెక్కులు లబ్ధిదారులకు పంపిణీ




### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ నియోజక వర్గంలో ఉన్న ప్రజలు ప్రమాదవశాత్తుతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయుతనిస్తూ పలువురు మండలానికి చెందిన వివిధ గ్రామంలోని 100 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సుమారు 52లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే బాలు నాయక్ పంపిణీ చేశారు .ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, పిఎసిఎస్ కొంద్ర శ్రీశైలం యాదవ్,చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీపీలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, సర్వయ్య యాదవ్, గోవింద్ యాదవ్,బిక్కు నాయక్, సీనియర్ నాయకులు తిప్పర్తి రూక్మా రెడ్డి,తెర సత్యనారాయణ రెడ్డి,యుగంధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ కసార్ల వేంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ పున్నబోయిన భూదేవి సైదులు,, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్ , మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారాంలో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుల్ తైక్వాడో అకాడమీ




### ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి నీలిగిడి వార్త

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముకుల్ తైక్వాడో అకాడమీ ని ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ,ఈ చక్కటి సదవకాశంను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా నేటి సమాజంలో విద్యార్థులకు చదువు తో పాటు మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరం అని , ఆత్మ రక్షణ కోసం కరాటే కుంగ్ ఫూ, తైక్వాడో విద్యలు ఎంతగానో దోహద పడుతాయి అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా చిన్నారులలో దాగిన నైపుణ్యాని గుర్తించి ఆ విదంగా ప్రోత్సహించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ,పేదరికం అనేది విజయాలకు అడ్డంకి కాదని నిరూపించారని .క్రీడాకారులను అభినదించడం జరిగినది .విద్యార్థులను ప్రోత్సహించి వారిలోని నైపుణ్యాని వెలికి తీసి వారి విజయాలకు కారణమైన కోచ్ ను ప్రత్యేకంగా అభినదించడం జరిగినది . అత్యుత్తమ శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో పాల్గొని పథకాలు సాధించేలా కృషి చేయాలనీ, పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు .ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, లక్ష్మారెడ్డి, మోహన్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్, కంది జ్ఞానేశ్వర్, భగత్, రాజు, పారునంది శ్రీకాంత్, నరేందర్ బల్లా , శ్రవణ్ ,రవీందర్, వీరేందర్ , మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని ఎమ్మెల్యేకు వినతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అసెంబ్లీలో ప్రస్తావించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిని కోరారు. ఆదివారం వారు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికలకు ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ విషయమై అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై గతంలో కూడా ఎమ్మెల్యేలు, మంత్రులను కలవడం జరిగిందని, అయినా సమస్య పరిష్కారం కాలేదని వివరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు శైలజ, లింగం, కాళిదాసు, దినేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరు పరిధిలో గల కృషి డిఫెన్స్ కాలనీలో నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక . ప్రెసిడెంట్గా అమరేందర్



శేరిలింగంపల్లి , నీలగిరి వార్త

జనరల్ సెక్రటరీగా జనార్ధన్ రావు ట్రెజరర్గా జోషి కుమార్ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గ శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి , కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , ఎండి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ , ప్యాక్స్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి కాలనీ మాజీ ప్రెసిడెంట్ మాణిక్ రెడ్డి , పాలకవర్గం సభ్యులు శ్రీరాములు , బల్వంత , నారాయణ , అమరేందర్ రెడ్డి , కాలనీ పెద్దలు, సభ్యులు అందరు పాల్గొన్నారు. నూతన ప్రెసిడెంట్ గా ఎన్నికైన ఎస్ అమరేందర్ బాధ్యతలు స్వీకరిస్తూ కాలనీలోని అన్ని సమస్యలు అందరి సహకారంతో పరిష్కరిస్తామని కాలనీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పారు. అలాగే కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి మెమోరండం అందజేయడం జరిగింది.

# కామారెడ్డిలో బ్రహ్మానందం సందడి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి ఇంటికి ఆదివారం సినీ హాస్యనటుడు బ్రహ్మానందం వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఆయనకు చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. బ్రహ్మానందం వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు, స్థానికులు పెద్ద సంఖ్యలో వచ్చి సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ...ప్రైవేట్ పనిమీద ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్పర్సన్







కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మానవత్వం చాటుకున్న మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామ శివారు లోని భవానిపేట్ స్టేజి వద్ద ఉగ్రవాయ గ్రామానికి చెందిన లింగం అనే వ్యక్తిని, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అటువైపు వెళుతున్న చైర్ పర్సన్ తన కారు ఆపి, అంబులెన్స్ కి సమాచారం వచ్చి దగ్గరుండి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి డాక్టర్లతో మాట్లాడారు.